



ప్రేమ !

ప్రేమ నిజంగా వుంది !

ఇంకా బ్రతికుంది !

అది వెల్లువ.... వెన్నెల.... వెలుగు !

వాళ్ళెవరూ నమ్మలేదు !

వాళ్ళ నమ్మకంతో నాకు పనిలేదు !

అయినా.... చెప్పడం ప్రారంభించేను !

* * *

నేనా గ్రామానికి అనుకోకుండా వెళ్ళడం జరిగింది ! మిత్రుడి పెళ్ళి !

మేము ఆ ప్రాంతానికి చేరుకొనేసరికి సుమూహూర్తానికి ఇంకా గంట సమయముంది.

పెళ్ళిపందిరంతా హడావిడిగా వుంది.... అంతహడావిడిలోకూడా స్పష్టంగా విన్పిస్తున్నాయి మంత్రాలు.... మంగళవాయిద్యాలు మంత్రాలకి సంగీతం సమకూరుస్తున్నాయి. పెళ్ళిచేసుకొనే వాళ్ళు తప్ప అందరూ హడావిడి చేస్తున్నారు. కాఫీగ్రటా కానిచ్చేసి పందిరికి దగ్గరగా వున్న కుర్చీలో కూర్చున్నాను....

అటు ఇటు చూస్తున్న నాకు పందిరికి అటు వైపుగా రెండు కుర్చీలు ఖాళీగా కన్పించాయి.... వాటిల్లో ఎవర్నీ కూర్చొనివ్వడం లేదు అక్కడే వున్న ఒకాయన....

ఎందుకు ?

అటువైపు వెళ్ళాను.... ఆ కుర్చీల్లో ఒకదాంట్లో కూర్చోబోయాను—

మళ్ళీ ఆయనే వచ్చాడు—

"దయచేసి ఇక్కడ వద్దండి....కావలిస్తే మరో కుర్చీ తెప్పించి పీటి పక్కనే వేయిస్తాను...." అన్నాడాయన.

నేనేం మాట్లాడలేదు....నిశ్శబ్దంగా యిదివరకటి కుర్చీ వైపు వచ్చేశాను.

నా దృష్టి పెళ్ళిమీద కంటె, ఆ కుర్చీలమీదే ఎక్కువగా వుంది.

సుముహూర్తం సమీపిస్తుండగా ఆ కుర్చీల్లోకి యిద్దరు. దంపతులు వచ్చికూర్చున్నారు.

నాకు విపరీతమైన కోపం వచ్చింది !

వాళ్ళలో ప్రత్యేకత ఏంటో, నాలోలేనిదేంటో నాకు అర్థం కాలేదు.

పెళ్ళి పూర్తయ్యింది.

వాళ్ళ గురించి నాపక్కనే కూర్చున్న ఒకతన్ని అడిగాను.

"ఈ వూళ్ళో ప్రతిపెళ్ళికి వస్తారు వాళ్ళు....వాళ్ళ ఆశ్వీర్వాదం పొందితేమేలు జరుగుతుందని నమ్మకం...."

సెంటిమెంటల్ ఫూల్స్ !

ఏదో ! 'క్యూరియాసిటి' బయలుదేరింది, వాళ్ళ గురించి తెలుసు కోవాలని.

చిరునామా కనుక్కొని నేను ఒక్కడ్నే బయలుదేరాను.

సన్నని బాట, అటూ ఇటూ కొబ్బరిచెట్లు దూరంగా కొండ మీద కోవెల.

సాయంత్రం ప్రశాంతంగా వుంది.

మెల్లగా కమ్ముతున్న లేతచీకట్లు....ప్రపంచాన్ని చూడాలనే ఆశతో మేఘాల చాటునుండి బయటకు వస్తున్న చిన్నితార....సప్త స్వరాలు పలుకుతున్న పిల్లగాలులు....గాలి కెరటాల అలికిడి తప్ప.... అంతా ప్రశాంత నిశ్శబ్దం.

పూరవతల యిల్లు.

మెల్లగా చేరాను అక్కడకి.... మాసినగోడలు .... ఏదో మొక్కలు చుట్టూరా....అందంగా ఆకాశాన్ని చూస్తున్న గడ్డిపూలు....

"ఏమండి ?" తలుపు తట్టాను—

తలుపు తీసిందావిడ. పరిచయాలయ్యాయి. లోపలికి ప్రవేశించిన నాకు మొదట కన్పించింది ఓ నులకమంచం.... మంచమ్మీద ఆయన...గోడకి వేంకటేశ్వరుడి పటం....దండేనికి బట్టలు....ఏవో పాత్రలు...

వాళ్ళుకట్టుకున్న బట్టలు కూడా అంత ఖరీదైనవికావు....దైన్యం తాండవిస్తోంది అడుగడుగునా—

"ఇలా ఎంత కాలం బ్రతగ్గలరు....ఇంత దైన్యంతో...." అసలా ప్రశ్న అడగవలసింది కాదు....కానీ అక్కడికి చేరిన కొద్ది క్షణాల పరిచయం, వాళ్ళు చూపిన చనువు, నాలోవున్న కుతూహలం, ఆ ప్రశ్నవేసింది ! వేనడిగిన ప్రశ్నకి—

"వున్నప్పుడుతింటాం ....లేకపోతేలేదు .... అయినా మనిషి తినడం కోసం బ్రతకాలా ?.... ఈ పిచ్చిగడ్డి పూలు, వెన్నెలా, చూరులోంచి కన్పిస్తున్న నీలాకాశం....రాత్రి మిలమిల మెరిసే నక్షత్రాలు....దూరం నుండి ఎలకోయిల స్వరం....చల్లని పిల్లగాలి స్పర్శ....పచ్చనిగడ్డి....ఇన్ని వుండగా .... వీటిని చూస్తుంటే,... ప్రకృతిలో ఐక్యమయిపోతుంటే .... గుప్పెడు గుండె భరించలేని ఆనందం అనుభవిస్తున్నప్పుడు ఆకలి గుర్తొస్తుందా ?....

ఆయనకినేను....నాను ఆయన...మా యిద్దరికి ప్రేమ.... ఆలంబన !

ప్రేమనే ఊపిరితో, అనురాగాన్ని మనసారా ఆస్వాదిస్తూ, అనుక్షణం స్వేచ్ఛా ప్రణయవల్లరిలో ఓలలాడుతుంటే, జీవితంలో నిక్షిప్తమైన మధురిమల మధురానుభూతిని పొందుతుంటే....

బ్రతుకు ప్రేమగా. బ్రతకడం ప్రేమగా, అనునిత్యం ప్రేమని ఆరాధిస్తూ, ప్రేమలో ప్రేమగా కలసిపోయి....సౌందర్య ప్రపంచాన్ని కళ్ళముందు ఆవిష్కరించు కొంటుంటే....ఆకలి, దప్పిక.... గుర్తొస్తాయా? నేనేం మాట్లాడగలను.

అప్పటికప్పుడు పరిచయమయినా అంతచనువుగా, హృదయానికి దగ్గరగా, లోతుగా, లోలోతుగా—

ఇంకో విషయం తెలిసింది....ఎవరైనా సహాయం చేద్దామని వచ్చినా సున్నితంగా కాదనడం వాళ్ళ ప్రత్యేకత....ఆ యింటిని ఆనుకొని వున్నతోటలోని కూరగాయల మీద వచ్చేది వాళ్ళ ఆదాయమట !

ఆ ఆదాయం కాకుండా....పక్కవూరిలో అ ర ఎ క ర ం వుందిట....ఏడాది కోసారి దానిమీద రాబడి ! జీవితంలోని వెన్నెలని, వసంతాన్ని మరీ దగ్గరగా చవిచూస్తున్న పుణ్యదంపతులు వాళ్ళు. నిత్యం వెలకట్టలేని రాబడి ప్రేమ ! నేను చూసిన 'ప్రేమదంపతులు' వాళ్ళే—నా జీవితంలో మరెవరు కన్పించలేదు అలాంటి వాళ్ళు—

జీవితమే ప్రేమ అనుకొనే వాళ్ళు !

.........………

ఆ పుణ్యదంపతుల గురించి మిత్రులకి చెప్తే వాళ్ళు ఈ జీగా నవ్వేశారు—

నవ్వేసి—

"....ఇపుడు ఇంతేనోయ్ ఫూల్.... మొదట్లో ప్రేమా, గీమా అంటూ కేకలు వేస్తారు... చేతుల్లో 'పైసా' లేనప్పుడు తెలుస్తాయి. అసలు రంగులు...." అన్నారు నాకు చాలా కోపం వచ్చింది.

"మీకు ప్రేమ విలువ తెలీదురా....విలువ తెలియడాన్కి హృదయం వుండాలి....అర్థం చేసుకొనే అర్హత కావాలి...."

"వోవోయ్ పెద్ద 'హార్ట్ స్పెషలిస్టు' వచ్చాడండి...." మళ్ళీనవ్వారు—

"అవును...మీరు చెప్పింది నిజమే....ఆర్థికపరిస్థితులు బాగోన ప్పుడు 'ప్రేమ' వగైరాలు వుండవు

కానీ...."

"హ....హ...హ.... ఇంక చెప్పకు !"

"ఓ నిముషం నా మాట వినండి....నా జీవితంలో మొదట సారి, చివరి సారి చూసిన 'ప్రేమదంపతులు' వాళ్ళే..."

"మళ్ళీ...."

"ఒన్ మినిట్! పరిస్థితులు ఎన్ని మారినా, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రేమతోనే జీవిస్తున్న వాళ్ళు వాళ్ళే....ఎందుకంటే—

"నేను చూసే సరికి వాళ్ళు షష్ఠిపూర్తికి దగ్గర వయస్సులో వున్నారు...."

ఎవరూ మాట్లాడలేదు !

ప్రేమలాంటి నిశ్శబ్దం !

నా కిప్పడికి, ఈ మనిషి యంత్రంగా మారిన యుగంలో కూడా అన్పిస్తోంది—

"ప్రేమవుంది ఇంకా....కానీ అన్వేషించాలి !"


రు. 1,00,000 వరకు బహుమతులు

# గెలవండి

**Specimen Total : 18**

| | | |
|---|---|---|
| 5 | 10 | 3 |
| 4 | 6 | 8 |
| 9 | 2 | 7 |

మొదటి బహుమతి : వెస్పా స్కూటర్ కలర్ టి. వి.
టూ-ఇన్-ఒన్ కన్సొలేషన్ బహుమతి :

| | | |
|---|---|---|
| 4 | | |
| | 5 | |
| | | 6 |

అధునాతన ఇంపోర్టెడ్ జపాన్ మోడల్ టూ - ఇన్ - ఒన్, రు. 700/- విలువ గలది. మీరు రు. 225/- లకే పరస్పర ప్రయోజనం పథకం (చెయిన్ స్కీము) ద్వారా మీరు పొందగలరు పై తెలిపిన నమూనలో 1 నుండి 9 వరకు అంకెలను ఉపయోగించి పై గళ్ళను నిలువుగా అడ్డముగా మూలలుగా ఎటుకూడిన 15 వచ్చేటట్లు నింపండి. ఒక అంకెను ఒకసారి మాత్రమే వుపయోగించవలెను. ఎంట్రీలు 15 రోజుల లోపున పంపవలెను.

**CHOICE INDIA (15-BV)**

Post Box No. 7125, NEW DELHI - 110 002